కాళిదాసు

(2-వ పేజీ తరువాయి)

మైన ప్రభుతా" ఇన్నీ, ఇప్పటిలాగే వున్న వని భావించుకోవచ్చు. ఈ నియమాలూ, నిబంధాలూ ఇత్యాదులు అయాకాలాల్లోని జనసంఖ్య, వృత్తులు, రాజకీయపరిస్థితులు, స్త్రీపురుషుల ఇంగితాలూ, మనోభావాలు, ఆహారవిహార నియమాలు ముఖ్యంగా దేశస్వాతంత్ర్యము మొదలగు వాటినిబట్టి ఏర్పడుతుంటాయి కాబట్టి సర్వకాల సర్వావస్థలందూ ఒకవిధానము నవలంబింపనలచినచో బాధపడేమో! అస్తు.

"కిం కృతకార్యద్వేషో, గర్హ్యం ప్రతి
విముఖతా, కృతావజ్ఞా?
హర్షంత్యమీ వికారాః ప్రాయే
శైశ్వర్యమదస్తేషు."

వారద్వేషు "డిమా నీ భార్యయే స్వీకరించ"మనగా "ఏమీ, ఈమె నా పూర్వగ్రహీతా?" అని రాజు ఆజ్ఞానం కనుబరచినమీదటఅంతవరకూయుసులో ప్రవర్తిల్లిన గ్రుద్దులాట బట్టబయ లవుతుంది. శాంతిసౌర్యాది ఆదరభావాలు ఎగిరిపోగా క్రుద్ధుడైమునిశిష్యుని నోటినుండి జడలిన అగ్నికణాలిచి. తపోవనవాసులకు తమను పాలించే మహారాజులయెడల ఎంతటి సౌమ్యభావం ఉండేదీ ఈ నాటకారంభంనుండి ఇంతవరకైనశ్లోకాలద్వారా బాగా వెల్లడిఅయింది కాని స్థితిగతులు విపమించేయెడల తెపస్వి భేదిధంగా రాజులమీద తిరుగబడతారో ఈ శ్లోకంవల్లా, ముందు ముందు ఈ అంకంలోనే రాగల మరికొన్ని వాక్యాలవల్లా స్పష్టమవుతుంది. "శమప్రధానేషు తపోధనేషు" అన్న ఇదివరకటిశ్లోకానికి దిలక్యం

"ఏం! చేసినపనిమీద ఇప్పుడియిష్టమూ! ధర్మానికి మోసం చాటుచేసుకోవడమూ! లేక తిరస్కారభావమా? ఐశ్వర్యంవల్ల మత్తెక్కిపోయినవాళ్లకు సాధారణంగా ఇటువంటి వికారాలు పుడుతూనే వుంటాయి."

ఎంత ఘాటైనవాక్యాలో! "ఈమె నా పూర్వగ్రహీతా" ఇంతే అన్నది రాజు. రాజ్యమదాధికారమదంచేత తమహోదానగాని, ప్రజలహోదానుగాని గుర్తెరుగని ఈ కౌలంగాటి నామమాత్ర మహారాజుల కీవాక్యాలు ఏప్రకారం రుచిస్తాయో!

జండు

బాలామృతం

బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యము నిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-13-0

క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసు రాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండు కంపెనీ,
118 సైనప్పనాయకన్ వీధి, మదరాసు.

జండు స్వచ్ఛమైన మందులును ఆంధ్రదేశములో జండు ఏజెంట్లవద్దనే కొనవలయును. ఇతర చోట్లలో కొనరాదు.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు

మెహతా కంపెనీవారి

సుందరి ఎలిగ్జిర్

SUNDARI ELIXIR

ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.

కమిషన్ ఎంపరిపద్ద దొరుకును

K. S. Mehta & Co, Madras.

సోదరాబాదు ఏజంట్లు:
పెంట్రలు మెడికలుస్టోర్సు, సికింద్రాబాదు.

మలబంధంతో బాధపడేవారికి ఇప్పటికి విమోచనం కలిగింది

శ్రేయస్కరమైన సాధనం

పర్గో-లాక్సు

పిపిగానుండు అమెరికన్ బిలేదవారి విక్షలు.

ఏజంట్లు లేనికోట యేజంట్లు కావలెను.

DAWN & CO., KALBADEVI, BOMBAY 2.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పవాయిగ్యాంగులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, (ప్రముఖులు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press No, 7, Thambu Chetty Street, G. T. Madras.

పందుంపుల్లలు

[కథ]

"ఈరా"

పందుంపుల్లలు నిండుకొని పదాశివరామ్మూర్తి మూడుగజాలబట్టా చేళ్లతోనే పళ్లుతోంకుంటున్నాడు. ఒక్కతనే యేమిటి యింట్లోవారీ అదే చేస్తున్నారు. హాస్టల్లో తనతోబాటు వుండిన గణేశన్ యీ పనే చేస్తుంటే—అరవాళ్ల పుట్టుపూర్వోత్తరాలు కలికికలికి — ఏడిపించేవాడు.

వెధవపుల్లలు, మహాగొప్ప బంగారం అయిపోయినట్టు పిలిలోకి రావడంలేదు. బజారుకెళ్లి కొనుక్కుర్రమ్మని, పెళ్లాం వారంరోజుల్నించీ చెవినిల్లుకట్టుకొని పోరుపెడుతూంది. ఇంట్లో ఆడపెత్తనం—అందులో పెళ్లాం పెత్తనం. రాత్రోజనాల దగ్గిర, మర్నాడు పుల్లలు తెమ్మని మరీమరీ చెప్పింది. ఈవంక పెట్టె, సంసారం వంటపట్టించుకోనందుకూ, ఉద్యోగం సంపాదించుకోలేకపోయినందుకూ మొగుణ్ని నాలుగు దెబ్బలేసింది. ఇవంతా నాకు కొదన్నట్టు సదాశివరామ్మూర్తి చెయ్యికడుక్కోగానే గోడవంటి పెట్టుకొని మంచంమీద పడుకున్నాడు. ఏల్నాటిశని పట్టిందని సాముద్రికుడు చెప్పినమాటలు జ్ఞాపకం వచ్చేవరకి నిద్రపట్టింది.

పొద్దుట లేస్తూనే యీవేళ పుల్లలుకొని తీరాలని నిశ్చయించుకున్నాడు, ఉదయం లేచీ యిల్లు కదలడానికి బద్ధకించి, యెలాగ తేనేం చీకటిపడుతూండగా బజారువేపు బయల్దేరేడు. ఇల్లు కదిలితే ఖర్చు. అందులో పెబ్బరొక్కటంగా వున్నవాడికి మరినీ. అందుకే శివరామ్మూర్తి బయటికి వెళ్లడానికి సాధారణంగా సాహసించడు.

వర్షానికి గొడుగు ఆగడంలేదు. ఈ యుద్ధకాలంలో సాధారణసంసార్లకు ఆకలి చగమే తీరుతుంది. అలాగే శివరామ్మూర్తి వర్షసగంమాత్రమే పొడిగా వుంచింది గొడుగు. చాకలి యింకా బట్టలు దేలేదు. ఇక ఆరేసుకొని కాలక్షేపం చేదామనుకున్నాడు. తాళాలుగొడుగులు పోయి, బోల్లంత డబ్బు వండగతో వొచ్చిన నుడ్డగొడుగుల్ని మనసులో తిట్టుకున్నాడు.

రామ్మూర్తి దేనికి జడిసేడో అదేఅయింది. హోటలో తగిలిన కాఫీహోటలుకి శాల్లీడ్సు కెళ్లేయి. పందుంపుల్లలకి యిదొకదండగ. దమ్మిడీముండకి రూపాయిపెట్టి.

వర్షం ఆగిపోయింది. బట్టలు తడిపి, గొడుగు ముడిచేసేవేళకి వర్షం ఆగిపోయింది. కొండంతో ఎండను కాయొచ్చును కాని, వెధవవర్షం వస్తే నానాయిబ్బంది అని మనసులో గొణుక్కొంటూ హోటల్లో ప్రవేశించేడు.

"సార్! గొడుగు బయట వుంచండి సార్!"

గొడుగుకొనసంచి పన్నగా నీళ్లు కారుతున్నాయి. కడపరాళ్లమీద సామాన్యులకు అర్థంకాని బొమ్మలు వేస్తున్నాయి.

శివరామ్మూర్తికి చురుక్కుమంది. "గొడుగులోతే ఎవ డిస్తాడు—నువ్విస్తావా?" అని కసిరేడు.

"బురదవుతున్నాదండీ — యిటివ్వండి అక్కడుస్తాను" అంటూ తనివ్వకుండానే చేతిలోని గొడుగు తీసుకున్నాడు అయ్యరు!

"డబ్బు బాగా దోస్తున్నారా!—ఎంత పాగరండీ యీ అరవజాతికి!!" పక్క కుర్చీలో వున్న తనబోటి అతిథితో అని కసితీర్చుకున్నాడు.

"వేలు చూపిస్తే మండ మింగేరకం కాదండీ యీ అరవాళ్లు!" అని చప్పున అనేసి, తెరువడ చప్పగిస్తున్నాడు అతిథి.

అవేంఖర్మమోగాని అరవల్ని యింతగా ద్వేషిస్తూనే, తెల్లవారకమునుపునుంచీ వాళ్లహోటల్ముందు వాళ్లారు ఆంధ్రులట!

"అయ్యర్!"

ఎవరూ రాలేదు. ఒళ్లుమండింది రామ్మూర్తికి. సెర్వర్ గాడిని అయ్యరని మన్నించడమేమిటి?—

"సెర్వర్!"

గొడుగు తీసుకున్న అయ్యర్ దగ్గిరికొచ్చేడు.

"ఏమంటిరి?" అడగవలసిన ప్రశ్న అడిగేడు విసుగ్గా.

"వస్తానుండండి" అని తిరిగి వెళిపోతూ, తన నియోజకస్థానం యిది కాదని చిన్నబుచ్చుకోడు.

"తెలుసునా డెవడైనా హోటలు పెడితే ఇలాగ విరగడైపోయాడు!నా బాబూ—జనం మానండి—తెలుసుకోవాల్సిన దోచేస్తున్నారండి!" పక్కతనితో ఫిర్యాదు చేసేడు శివరామ్మూర్తి.

"అయ్యో—మెల్లగా అంటారూ!"అంటూ మీసాల కంటుకున్న కాఫీఅయినా తుడుచుకోకుండా వెళిపోతున్నాడతను.

అరవదేశంలో తరతరాలనుంచీ పాతుకపోయిన తెలుగుజమీందార్లూ తెలుగుపెట్టుబడిదార్లూ ముప్పైలక్షలమంది యితర తెలుగువాళ్లూ, జ్ఞాపకంరారు. తమకి పట్టుబడిన విద్యతో అరవాళ్లు బతుకుతుంటే, అదిచేతగాక యీర్ష్యపడతారు తెలుగువాళ్లు!

అయ్యరొచ్చి దండకం ఒప్పజెప్పేదు కనాజుప్రకారం. జాలితాలోంచి ఉప్మా తెమరి, తెమ్మన్నాడు కొరకొర చూస్తూ రామ్మూర్తి.

పూర్వం దేవడబ్బులు పెడితే కడుపు నిండా టిఫిన్ వచ్చేది. ఈ యుద్ధపురోజుల్లో, ఆడబ్బులకి టిఫిన్ పంటికిందకు రాదు. కాఫీ గొంతుక తడిచెయ్యడానికి చాలదు. పొగాకాకు చిరగుల్నితోటుకింద దాచేసి గుట్టుగా గడుపుకుంటూన్న శివరామ్మూర్తి పోటి వాళ్లకి త్రిశంకుస్వర్గంలాంటిరోజు లివి.

అయ్యర్ చిటీ రాసిచ్చేడు. మూర్తి సాదరంతో కాఫీ తాగుతున్నాడు. సకలపాపహరమని అయిన బాల్చీపట్టుకొని బల్లలు తుడిచే కుర్రాడొచ్చేడు. గ్లాసులో కాస్త కాఫీమిగిలున్నా—కిరవులో అధికమాసం—బాల్చీలో గ్లాసు పడిపోయేడు. మోక్షప్రాప్తిశోషం, కాసీలో సగంప్రాణం వుంటుండగానే గంగలో నీస్తారట—యిది అలాగుంది. ఇల్లు జనులు దేరివఘడియ మంచిది కాదని మూర్తి కోపం దిగమింగుకున్నాడు.

డబ్బులిచ్చేసి గొడుగు తీసుకొని హోటల్ మెట్లు దిగుతుంటే, స్నేహితుడొకడు ఎదురయ్యేడు.

"ఎక్కడికిరా?" అని అడగకూడని ప్రశ్న!

"ఇక్కడికే."

"అంటే?"

"బజార్లోకి"

"ఎందుకూ?"

"పందుంపుల్లలకి"

"ఇప్పుడా నీకు తీరుబడైంది, వెధవపుల్లలకి? రా, కొంచెం కాఫీతాగి నేనూ వస్తాను బజార్లోకి" అని బలవంతంగా హోటల్లో కిడ్చుకెళ్లేడు.

స్నేహితుడిదగ్గర చిల్లర లేదనడంవల్ల, ఆ డబ్బులు తనే యిచ్చుకోవలసివచ్చింది శివరామ్మూర్తి. ఈచిల్లరకరువూ నా పీకల మీదికేనా పరమేశ్వరా అని సణుపుకుంటూ నూడిలాలు వెళ్లించేడు.

"ఒరే! ఏంట్రా దున్నపోతు నడకా నువ్వున్నూ, బట్టలంతా బురద చేసుకున్నావు" అని స్నేహితుడు కసిరేడు.

మూసుకుంటే పంచకీ చొక్కాకీ పూర్తిగా బురదమరకలైపోయేయి. కళ్లమొయ్యా కోపమొచ్చింది.

స్నేహితుడు యేదో సోద చెపుతున్నాడు. రామ్మూర్తి అదేదిట్రో బోధపర్చుకోకుండానే ఊకొడుతూ నడుస్తున్నాడు. గొడ్డుపోయినట్టు బజార్లో యెక్కడా పుల్లలమ్మేవాళ్లు కనపించలేదు. పొగరుబోతు డైరివర్లు- తప్పకున్నాడు గాని, లేకపోతే బురదతో స్నానం అయిపోయి వుండేది. ముగ్గురిసిపాల్టీ అలా గేడుస్తూంది. ఓట్లమీద నన్ను క్రద్ధ పూరుమీదుంటేనా కంకరంటే మెట్లుంగనే కాన్సిలర్లకి!

తిరిగిపోదామనుకుంటుంటే, దేవతలాగ గంపతో పుల్లలు పెట్టుకొని ఒకత్తె కనిపించింది. వర్షానికి తడిసిపోయి ఒకమూలని ముడుచుకుని కూర్చొనుంది.

"ఎంత కిస్తున్నావ్ కట్ట?" అని ఒక పుల్లలకట్ట తీసి లెక్క పెడుతున్నాడు శివరామ్మూర్తి.

"కానీ కొనటంది."

"పట్టుమని పదిపుల్లలైనా లేవు, కానీ కొనటా? ఏంఘోరం!—కానీకి రెండియ్యి."

"రావు బాబు."

"పోనీ అర్ధణాకి మూడియ్యి."

"లేదు బాబు."

"అణాకి ఐదిస్తావా? నామాట విను" అన్నాడు.

"లేదండి— మీ రలాగ కొనుకుతారుగదా? గొప్పోళ్లు- మావేం తిట్టాం సెప్పండి?"

"అలాగని యింత ఘోరమా?"

"బాబు మీకు తెల్లా యుద్దం—"

"నీ యిష్టం! యుద్ధమైతే నీపుల్లల కేవేం? ప్రతివాడికి యుద్ధం పేరు చెప్పి ధరలు పెంచెయ్యడం అలవాటైపోయింది" అని కసిరేడు.

ఊరుకుంది.

"యుద్ధమని చెప్పి వాల్గిసి పారేసిన పుల్లల్ని యింత ఘోరంగా అమ్ముతావట్రే? మాను పోలీసుల్తో చెప్తాను" దాని మూర్ఖతకి చీదాట్లు పెడుతున్నా ననుకున్నాడు రామ్మూర్తి.

"బావలడబ్బు లొట్టికెళ్తే నేరు గింజలావు. ఒకదమ్మిడీ ఎక్కువ కమ్ముకోకపోతే యెనాగ బతుకుతాం సెప్పండి?"

"అయితే నన్నేం చెయ్యమంటావ్?"

"తెలిసున్న మారాజులు మీరూ ఆడగంటే, యెనాగ బతుకుతాం బాబు యీ కాటకానికి? గింజలస్తావోళ్లని సవకసెయ్యమనండి—నాను కానీకి రెండు కట్టలిస్తాను. ఆల్ల నేవీ అనలేక— నానా అలగాగా దొరికేను బాబు?" ఏడుపుంది.

తెక్కెనసరుకు లన్నిటికీ ధరలు పెరిగిపోతే, దాని బరువుకోకుండా పందుంపుల్లలకి కూడా ఆమనిషి ధర పెంచవలసివచ్చిం దని శివరామ్మూర్తి అప్పుడు గ్రహించేడు. యుద్ధానికీ పందుంపుల్లలకీ సంబంధం వుందని అప్పటిదాకా తోచనేలేదు.

"పెద్దవదుపుకున్న బాబులు, మానాబోళ్లకి పదిమందికి సెప్పవలిసినోళ్లు కోపంసేస్తే యేసనగల్నా?"

స్నేహితుడు నవ్వుతున్నాడు. శివరామ్మూర్తికి నోరాడలేదు. ఆర్థికశాస్త్రంలో ఆనర్సు పేసయ్యేడు. గవ్వకీమారని పుల్లలమ్ముకోలేని—ఆడది — తనకి ఆర్థికరహస్యాన్ని బోధపర్చవలసివచ్చింది. అదిగాక పోయినా వెధవపుస్తకాల చదువులు — సామాన్యజ్ఞానాన్ని చంపేస్తాయి. లేకపోతే తన తిలెక్కడ? దాని తిలెక్కడ?

మాటాడకుండా అర్ధరూపాయికాసు దాని చేతిలోపడేసి నాలుగుకట్టలు తీసుకున్నాడు.

"అణా చేరానికి అర్ధరూపా యిచ్చినారు, నాను సిల్లరెక్కణ్నుంకి తెచ్చుమా?"

"నీదగ్గిర చిల్లరలేనట్రే?" అని గద్దించేడు.

"ఉంటే బేరం సెడగొట్టుకుంటానా?" అంది. అంత తెలివితక్కువదాన్ని కానని దాని ఉద్దేశం.

స్నేహితుడిదగ్గర పుచ్చుకుందామంటే, చిల్లర లేదని హోటల్లో తనకే డబ్బులు తగిలించేడు. నాలుగుపక్కలా చూసేడు.

"ఇంకెవరూ లేరూ పుల్లలమ్మేవాళ్లు?"

"వానకి అందరూ పారిపోనారు. నా మాట అబద్ధమైతే బజారుసూసుకోండి"

"అదిలాగ తే" అర్ధరూపాయి పుచ్చుకొని యింటివేపు నడిచేడు. ఈరోజుల్లో మాపొగయినోటకి విలువ పద్ధాలు గణాలు. జేబు మారకం. అదీ కళ్లద్దాలు పెట్టుకున్న తెలుగువాళ్లకి దొరకదు—పోలీసుల కప్పజెప్పుతారన్న భయంవల్ల. మారకం యిచ్చి చిల్లర పుచ్చుకోవడం శివరామ్మూర్తికి కసటుపడదు.

"మొదట్లే అనుకున్నాను—యయ్యోరిన వేళ మంచిది కాదని—వెధవపుల్లలు!" అని కొన్నిమాటలు లోపలకి కొన్ని పైకి గొణుక్కున్నాడు.

"ఏవిట్రా గొణుగుతున్నావ్?" అని స్నేహితుడు పరామర్శించేడు.

"ఈవేళ ఎవడిమొహం చూసేనో కాని, వెధవది—అన్నీ అవకతవకలే"

"చదవేస్తే వున్నమతి పోయింది. తలపొగా చుట్టడంచేతగాక బుర్ర వంక అన్నట్టుంది —"నీచాదస్తం తగలడిపోనూ..." అని వేళాకోళం చేసి స్నేహితుడు యింకో సోవని వెళ్లేడు.

చికాకు లన్నీ బుర్రంతా వికారంగా చేసేయి శివరామ్మూర్తికి. పందుంపుల్లలమ్మేది తనకి ఆర్థికసూత్రాలు బోధించడం- చివరకి తనకి దొరికిన ఏ. ఆర్. పి. ఉద్యోగం మూడా, దేశానికి మరి బాంబులు ప్రయోగం లేదని నిబ్బరపడిపోయిన ప్రభుత్వపద్ధతివల్ల వూడిపోవడమూ అలోచించుకొంటూ నడుస్తున్నాడు. "చదువులకి తెగినట్టే ఉద్యోగాలు తగలకుస్నాయి. ఉద్యోగా పేకు పెట్టి స్వతంత్రజీవనాన్ని చంపేస్తున్నాయి వెధవచదువులు!"

ఆలోచనల్నీ తెగగొట్టుకొని యింట్లో ప్రవేశించేడు.

"తెచ్చేరా?" ఎదురొచ్చింది ప్రశ్న.

"ఏవిటి?"

"బజారు కెందు కెళ్లేరు?" అని ఎదురు ప్రశ్న. ఈప్రశ్నలో వున్న చీవాట్లు శివరామ్మూర్తి అర్థం చేసుకున్నాడు.

"బజారంతా గాలించినా లేవు" అని బెదురుమాటలతో నిట్టూర్చేడు.

"నాకు! తెలీదూ?—యిక్కడా అక్కడా షికార్లుకొట్టి, కుచ్చిటప్పాలుకొట్టి తిరిగొచ్చేరు! మీకు మామూలే!"

"చిత్తే—దైవసాక్షీ!"

"దేవుడూ దయ్యమూ దీనికి సాక్ష్యం రావాలి! తీసికెళ్లిన డబ్బు లేవీ?" జేబులోంచి తీసి యిచ్చేడు.

"తక్కిన పదజాలాలు?"

"ఖర్చయిపోయేయి - వెధవది యిల్లు కదిలితే ఖర్చు."

"కాఫీలకీ సిగ్గులేదు కొయ్యగూరకీ సిగ్గులేదు. నేను అనడమూ మానను, మీరు చెయ్యడమూ మానరు - మంచి మనిషికి ఒక్కమాట చాల్నా..."

శివరామ్మూర్తి నోరెత్తలేదు.

"మరి రేపేం పెట్టి కడుక్కుందాం అనుకున్నారు?" అని యింకొక యక్షప్రశ్న.

"టూత్ పేస్ట్ కొనితెస్తాను - వెధవపుల్లల కంటె"

"అదీ మన ప్రయోజకత్వం!"

శివరామ్మూర్తి మూటాల్లేసు. తనుపడిన పాట్లు చెప్పుకోవడానికి అభిమానమేసింది.

"ఇంట్లోపడున్న ఆడదానిపాటి చేసేరు కారు."

ఏమి టన్నట్టు పెళ్లాం ముఖంలోకి చూసేడు.

"మీ ప్రయోజకత్వం తెలిసుంటే—"

"పుల్లలుకొన్నావేంటి?" అని ఆశ్చర్యంగా అడిగేడు.

"ఆగూట్లో చూడండి" అని తెల్లబోయిన అతని ముఖం జాలిగా చూసి నవ్వింది.

గూట్లో బొద్దుగుండా, పాతకూరలబుట్టలోంచి చింపినబద్దలూ వున్నాయి.

రాయల్ ఇండియన్ నేవీ

ఈ సర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగా నున్నవి:

	ప్రారంభజీతం.	విద్యార్హత.	వయస్సు.
కమ్యూనికేషన్ బ్రాంచి (సిగ్నల్సు)	రు. 60	6-వ ఫారం	17½నుంచి 24 సం॥
రేటింగు	... రు. 60	,,	17½నుంచి 26 సం॥
కిచెన్	... రు. 40	4-వ ఫారం	17½నుంచి 24 సం॥
స్టోర్కీపర్లు	... రు. 40	,,	,,

అలవెన్సులు:—భోజనము, దుస్తులు, ఉచితరవాణాలు ఉచితము.

పూర్వానుభవం అక్కర లేదు.

యితర వివరాలకు వ్రాసుకొనుడు:

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,
బెంగుళూరు, తిరునెల్లి,
బళ్లారి, తిరునినాపల్లి,
బెజవాడ, మదురు,
కోయంబత్తూరు, వెల్లూరు,
కన్నూరు, విశాఖపట్టణం.
కడప,



జమున

యింగ్లీషుడాక్టర్లు, ఆయుర్వేదవైద్యులు, యునానిహకీములచే వాడబడి దేశమంతట ఖ్యాతిగాంచిన మాలికా మలాము. ఏ చర్మవ్యాధి యైనను సరే తప్పక మాన్పును. జమున ప్రతిచోట అమ్మబడును. చిల్ల పెద్దడబ్బి రు. 0-12-0. చిన్నడబ్బి 0-2-6

తయారుచేయువారు:- పిసె కెమికల్ వర్క్సు, గుంటకల్.

మద్రాసు ఏజంట్లు:- సెపర్డ్, ఎలైన్ క్రేడ్ ఏజన్సీస్, త్యాగరాయనగర్.

అరేబియన్ నైట్సు కథలు

(2వ పేజీ తరువాయి)

లన్నియు చెదరి యటు నిటు పక్షిపోయెను. అంతట తోడేలు కోడియై యాగింజలను మ్రింగివేసెను. దురదృష్టవశమున నొక గింజ మాత్రము దొరలి ఒకమూల దాగియుండెను. కోడి దానిని జూచి ఆవైపునకు పరుగెత్తెను. అంత నాగింజ చేరువాపు గరించి ఒక నీటిపాత్రలో దూరెను. కోడి యుపెద్దచేపయై దానిని తరుమ సాగెను. తుదకా రక్కసి భీకరమగు భూమరూపయై, మంటల గ్రక్కుచుండెను. రాబకుమార్తె కూడ ఆరూపమునే ధరించెను. వారిరువురును చాలసేపు ఘోరసంరంభము జరిగెను. రాజనందిరమంతయు పొగతో నిండిపోయెను. మా కూపిరి సలిపినదికాదు. మేము నీటిలో దాగికొంటిమి. ఆకస్మికముగ నా రక్కసి మమ్ముల నెదుర్కొనెను. తక్షణమే రాకుమార్తె దానిని సంహరించుటకు ప్రయత్నించెను. ఇరువురును నిప్పుల గ్రక్కుచుండిరి. వానిలో నొక అగ్నికణము నా కంటిలో దూరి నా దృష్టిని పోగొట్టెను. రాజునకు క్రోధిభాగమును, గడ్డమును అంటుకొనెను. నేనకుడు మరణించెను. మా ప్రాణములపై ఆశ నశించెను. తోడనే యొకశబ్దము "సర్వేశ్వరుడు మనకు సహాయ మొనర్చెను. ఆతని మూలమున నాకు విజయము చేకూరినది."అని వినవచ్చెను. మేము పరికించి చూచుసరికి రాకుమార్తె రక్కసిని భస్మీభూతము గావించెను. అమె తరువాత కొన్ని నీళ్లను మంత్రించి నాపై జల్లగానే నెప్పటి యట్ల మమ్మాకృతితో మెలంగుచుంటిని. కాని నాకంటిలోపముమాత్రము పోలేదు. మహారాజునితో నబలయగు ఆరాకుమారితో సంగర మొనరించి, జీవించుట కష్టము. అందుచే నామె "మంటలు! మంటలు! నా ఆయుర్దాయ మొకనిమిషము మాత్రమే యున్నది. ఇట్టి రక్కసులతో పోరాడుట నాకభ్యాసములేదు. పుచ్చకాయగింజలతో నొకటి నా కంటబడకుండగ దొరలిపోవుటచే నిట్టిప్రమాదము జరించినది. ఆగింజ యుండ ఆ రాకుమారియు నుండుటచే నిది యింతకాలము బ్రతికినది. అందుచే మాకు పృథివ్యాప్యాకోశములపై సంగ్రామముజరిగినది. నా మంత్రముల నన్నిటిని ప్రయోగించితిని. సర్వేశ్వరుడు తోడ్పడి రక్కసిని నుండంతి నుండదించినాడు. నేనిప్పుడు మరణించుచున్నాను." అని కేకవేసెను. తక్షణమే యా మెయొక్క భస్మీపటలమాయెను. రాజమందిరమున నెల్లెడల రోదనధ్వనులే వినవచ్చుచుండెను. రాజామెనామము చిరస్థాయిగ నుండున ట్లొక గోరిని కట్టించెను. పిమ్మట నాతడు నన్ను తీరి "అయ్యా! నీ విచ్చటికి వచ్చువరకును మేమందరము సుఖముగా కాలముగడపితిమి. పిమ్మట మేము కష్టముల పాలగుచుంటిమి. నీమూలమున నా ప్రియపుత్రికను, విశ్వాసపాత్రుడగు సేవకుని గోల్పోతిని; నా శరీరము మండి యీరీతిగ బాధనొందుచుంటిని. ఇందులకు నిన్ను నిందించుట లేదు. నీవు నిమిత్తమాత్రుడవు. అంతయు భగవదిచ్ఛ. అయినను నీపాడు మొగము నింతటనుండి నా కంటబడనీయకుము. నీ వీక్షణమునే యీనగరము వీడి యెచ్చటికేని పొమ్ము. లేదిపో నీవు మరణము నిశ్చయము" అని పలికెను. ఎచ్చటకుపోయినను నాదురదృష్టము నన్ను వెన్నంటి వచ్చుచుండుట కెంతయు వగచుచు అచ్చటినుండి బయలుదేరితిని. బాగ్దాదు నగరాధీశునితో నాకష్టనిష్ఠురముల విన్నవింపవలెననికి యద్దేశముతో అనేక రాజ్యములను దాటి నే డిచ్చటికివచ్చి, తిక్కివారిని కలసికొంటిని. అప్పుడాయింటియజమానురాలు "నీ కథ యెంతయు విచిత్రముగా నున్నది. నిన్ను క్షమించితిని. నీయిష్టము వచ్చినచోటికి పొమ్ము" అని యానతి చెప్పెను. ఇతరులచరిత్రల వినవలయునన్నికి కుతూహలముతో నాత డచ్చటనే కూర్చుండెను. తరువాత మూడవసన్యాసి తన వృత్తాంతము నీరీతిగా నుడువ మొదలిడెను:

పాన్ ద్యున్

ఇన్ష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

(1939 సం॥ ఇండియాలో ఇన్ కార్పొరేటు చేయబడినది)

ప్రధాన కార్యాలయము—మధుర

బొంబాయి బ్రాంచి: లాయడ్సు బ్యాంకు బిల్డింగు, హార్నబి రోడ్డు, బొంబాయి.

అహమదాబాదు బ్రాంచి: నెం. 1761, గాంధీరోడ్డు, అహమదాబాదు.

వివిధరకముల అగ్ని భీమా.

చందావేసి, చెల్లించిన మూలధనము	... రు. 15,00,000
ఇన్ష్యూరెన్సు ఫండ్సు, రిజర్వు	... రు. 20,84,422
	రు. 35,84,422

చీఫ్ ఏజంట్లు:

మేసర్సు ఎ. & యఫ్. హార్వి,
మధుర, తూత్తుకుడి, అంబాసముద్రము మున్నగునవి.

మేసర్సు కె. యం. యస్. లక్ష్మణయ్యర్ అండ్ సన్సు,
మధుర, దిండివనం, మదరాసు, నగరి, బెజవాడ, కాకినాడ & విజయనగరము.

వివరములకు పై ఆఫీసులలో దేనికైనను వ్రాయవచ్చును.

చలికాలము-ఆరోగ్యము

"నిక్సాల్" నేవించడానికి శీతకాలమే ప్రశస్తమైనది. దృఢంగా సత్తువకలిగియుండాలనుకుంటే, నేటినుంచే "నిక్సాల్" నేవించండి. ఇప్పుడు లభించే ఔషధా లన్నింటిలోకి, స్త్రీపురుషులకు "నిక్సాల్" దివ్యమైన బలవర్ధకౌషధము. పురుషులకు వెండిలాతగల గుళికలు, స్త్రీలకు బంగారుపూతగల గుళికలు. వెల: పెద్దహ్యాకెట్టు రు. 8/- చిన్నప్యాకెట్టు రు. 3-4-0. పోస్టేజి వేరు.

మీకు అసాధారణపటుత్వం కావాలనుకుంటే "స్పెషల్ నిక్సాల్"ను వాడండి. మొట్టమొదటిరోజునే మీకు మంచి గుణం యిస్తుంది. "స్పెషల్ నిక్సాల్" వివాహం అయినవారికి మాత్రమే, బ్రహ్మచారులకు కాదు. వెల: పెద్ద సీసా రు. 50/-, చిన్న సీసా రు. 12-8-0, పోస్టేజి వేరు.

మీ లోకల్ కెమిస్టులవద్ద లభించకపోయినచో దిగువ అడ్రెసుకు ఆర్డరు పంపుడు.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

NASH & ELLIS,
Prospect Chambers annexe,
Hornby Road, Fort, Bombay.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

FOR WASTING DISEASES

బలహీన పరచు జబ్బులు

ఏంజియర్సు ఎమల్షన్ Angier's Emulsion లో జంతువుల క్రొవ్వేమిలేదు. అది తయారుచేయబడే టప్పుడు చేతితో తాకబడదు. కాబట్టి అన్ని కులాలవారు దానిని వాడవచ్చును.

యుద్ధప్రతిబంధకములవలన నష్టములు మితభరుపబడినవి.



ANGIER'S EMULSION

1944 లో మీ అదృష్టం

మాసఫలాలు రు. 3/- వారఫలాలు రు. 10/-

(దశాఘట్టి, గోచారాగుల ననుసరించి ద్వాదశ భావఫలము భావుభాలు, అనుకూల తేదీలతో తెలుపబడును.) జాతకం లేక జనన తేది పంపవలెను. వి. పి. ప్రత్యేకం.

బంగారు, వెండి, వేరుశనగ మొ॥ మార్కెటు ధరలు ఒక్కొక్కటి రు. 25/-

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులు (కావలి, నెల్లూరుజిల్లా.)

బయో-టోన

మీబిడ్డల ఆరోగ్యమునకు

దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాఖర్చు అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.

ROY & COMPANY.,